విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
అది తక్కువ సమయంలో ప్రజాధరణ పొందుతున్న
మన ప్రజాశక్తి తెలుగు దినపత్రికలో
అనుభవం, ఆసక్తిగల విలేకర్లు కావలెను
ఎటువంటి టార్గెట్లు లేవు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్
నియోజకవర్గ ఆర్.సి
మండల రిపోర్టర్
సంప్రదించండి : 9030320743

తెలుగు దినపత్రిక
# మన ప్రజాశక్తి
ప్రజాగళమే.. మా కలం
www. ManaPrajasakti.com
తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్




నల్గొండ | శుక్రవారం,సెప్టెంబర్25,2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:349 | పేజీలు: 8 | వెల: రూ.4/-



## నీట్ పీజీ-2026 ఫలితాలు విడుదల

- అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫలితాలు, ర్యాంకుల వివరాలు
- వివిధ కేటగిరీలకు క్వాలిఫైయింగ్ కటాఫ్ స్కోర్లను ప్రకటించిన బోర్డు

న్యూఢిల్లీ,సెప్టెంబర్24,
దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఈ ఫలితాలను గురువారం అధికారిక వెబ్‌సైట్ natboard.edu.in లో అందుబాటులో ఉంచింది.

## ఫారం-6లో మార్పులపై స్పష్టత ఇవ్వాలి

- ఓటర్ల డేటా మార్పుల వెనుక అసలు నిజాలేంటి?
- ఎన్నికల కమిషన్పై మంత్రి పొన్నం తీవ్ర ఆరోపణలు

### ఓటర్ల పేర్ల తొలగింపుపై పూర్తి వివరాలు వెల్లడించాలి

హైదరాబాద్,సెప్టెంబర్24,
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశాలు ప్రజల్లో అనేక ప్రశ్నలను, అనుమానాలను కలిగిస్తున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఓటర్ల జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. గత 10 నెలల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న అంశం తాజాగా వెలుగులోకి వచ్చిందని మంత్రి తెలిపారు. వారి అభ్యంతరాలు కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ, ఎన్నికల జాబితా సాఫ్ట్‌వేర్కు సంబంధించిన అంశాలను కూడా స్పృశిస్తున్నాయని చెప్పారు.



**ఫారం-6లో మార్పులపై స్పష్టత ఇవ్వాలి..**
కొత్తగా ఓటు హక్కు పొందే పౌరులు ఉపయోగించే ఫారం-6లో ాx=కు సంబంధించిన ప్రశ్నలను చేర్చడంపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. ఫారం-6 అనేది నిబంధనల ప్రకారం నిర్దేశించిన చట్టబద్ధమైన ఫారం అయితే, అందులో మార్పులు చేయడానికి ఏ ప్రక్రియ అనుసరించారు? ఎవరి అనుమతితో మార్పులు చేశారు? ఆ మార్పులకు చట్టపరమైన ఆధారం ఏమిటి? అనే విషయాలను ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందే యువతకు ఎలాంటి అనవసర ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఫారం-6లో చేసిన మార్పులపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఎన్నికల సంఘం దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని కోరారు.

**పారదర్శకత అవసరం..**
ఐటీ వ్యవస్థ ద్వారా ఓటర్ల డేటాలో మార్పులు చేసే విధానం ఉంటే, క్షేత్రస్థాయిలో చట్టబద్ధమైన అధికారాలు కలిగిన పాత్ర, వారి పర్యవేక్షణ, బాధ్యత ఏమిటో ఎన్నికల సంఘం స్పష్టం చేయాలని మంత్రి అన్నారు. ఓటర్ల డేటా ఎవరు మార్చారు? ఎప్పుడు మార్చారు? ఏ కారణంతో మార్చారు? ఏ అధికారి అనుమతితో మార్చారు? అనే వివరాలకు ఆడిట్ ట్రయల్ ఉండాలని, అవసరమైన మేరకు ఆ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.




## ఇక ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికే!

### సుప్రీంకోర్టులో దానం పిటిషన్ తిరస్కరణ

హైదరాబాద్,సెప్టెంబర్24,
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఉప ఎన్నికలో పోటీ చేయాలని సూచించింది. పదవితో పాటు పార్టీ మారితే ఫిరాయింపు కిందకే వస్తుందని, అది తప్పని తేల్చి చెప్పింది. దీంతో హైకోర్టు తీర్పు అమల్లోకి రానుంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ గెలిచారు. 2024లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీ అయినట్లు కూడా పేర్కొంది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు.అయితే సుప్రీంకోర్టు ఆయన అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవి ఖాళీగా మారిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు దానం నాగేందర్ ఖైరతాబాద్ వినాయకుడి వద్దే ఉన్నారు.



## ఈసీలో అంతర్గత కలకలం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలపై ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలు
- ఓటర్ల నమోదు ఫారం 6 మార్పులపై తీవ్ర వ్యతిరేకత

న్యూఢిల్లీ,సెప్టెంబర్24,
ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న పలు కీలక నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలు దేశ రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

## ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలి

- ఎన్నికలపై పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని ఆదేశం



అమరావతి,సెప్టెంబర్24
ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన రాబోయే ఎన్నికల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నేతలకు దిశానిర్దేశం చేశారు.

## విశాఖను ముంచెత్తిన భారీ వర్షం

- కళింగపట్నం వద్ద తీరందాటిన వాయుగుండం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో దంచికొడుతున్న వర్షాలు



అమరావతి,సెప్టెంబర్24,
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కళింగపట్నం వద్ద తీరం దాటింది. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వేకువజాము నుంచి పడుతున్న వర్షాలకు విశాఖపట్నం నగరం జలదిగ్బంధంలో చిక్కుకోగా, రికార్డు స్థాయిలో 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## నవంబర్‌లో విశాఖ సదస్సు

- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం

### సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం

అమరావతి,సెప్టెంబర్24
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు.






## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు

న్యూఢిల్లీ,సెప్టెంబర్24,
కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య విభేదాల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎస్ఐఆర్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది.

## రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

### జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు

- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు
- వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట
- అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

హైదరాబాద్,సెప్టెంబర్24,
రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఆస్తుల యజమానులు ఇకపై నేరుగా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఇతరులకు బదిలీ చేసేందుకు కూడా మార్గం సుగమమైంది.

# డ్రగ్స్ మహమ్మారిపై ఏపూరి దండోరా..
# సెప్టెంబర్ 29 సభను చారిత్రాత్మకం చేయాలి







**యుద్ధనౌక డా. ఏపూరి సోమన్న**

**ప్రజాశక్తి,నల్లగొండ :**

యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ ఏకమై దండోరా వేయాల్సిన సమయం ఆసన్నమైందని యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు.

డ్రగ్స్ పై ఏపూరి దండోరా సభను విజయవంతం చేయడానికి ఈరోజు నల్గొండ లోని పీఆర్టీఎస్ భవన్ లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఎస్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గూడపూరి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. ఏపూరి సోమన్న మాట్లాడుతూ.."ఈరోజు తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతోంది. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు, సమాజ సమస్య. పాఠశాలలు, కళాశాలల దగ్గర కూడా డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోంది. దీనిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా, ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. అందుకే 'డ్రగ్స్ పై ఏపూరి దండోరా' అనే నినాదంతో సెప్టెంబర్ 29న గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నాం.

ఈ సభ కేవలం మాటలకు పరిమితం కాదు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి గడపకు చైతన్యాన్ని తీసుకెళ్లే సభ. ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఈ సభలో భాగస్వామి కావాలి. గ్రామ గ్రామాన డ్రగ్స్ పై దండోరా వేయాలి. సెప్టెంబర్ 29 సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు.

గూడపూరి సంజయ్ మాట్లాడుతూ..సభ అధ్యక్షులు గూడపూరి సంజయ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 29న జరిగే సభ కోసం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏపూరి ఫౌండేషన్ చేస్తున్న పోరాటానికి టీఎస్ ఈఎఫ్ తో పాటు అన్ని ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాలను సభలో అమలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల తమ ప్రాంతాల్లో జరుగుతున్న అనర్థాలను వివరించారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, యువతకు అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 29 సభకు తమ సంఘాల తరపున వేలాదిగా తరలివస్తామని ప్రకటించారు. చివరగా సెప్టెంబర్ 29న జరిగే ఏపూరి దండోరా మహాసభను జయప్రదం చేయాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పది మందిని సభకు తీసుకురావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గట్టిగుండ్ల రవి ఏపూరి ఫౌండేషన్ సీనియర్ నాయకులు, పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

ఒకరం శ్రీను , ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు మేడి నరసింహ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు
కందుల మోహన్,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు
పుల్లెంల సందీప్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు
ఐతగోని జనార్ధన్ గౌడ్ , బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు
తలారి రాంబాబు ,డి.ఎస్.పి జిల్లా అద్యక్షుడు కట్టిల శివకుమార్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాల నాగరాజు – తెలంగాణ మాదిగ స్టూడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
అనుముల సురేష్ , స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జ దేవయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సనియర్ నాయకులు ఎరోళ్ళ శ్రీను , కొండ కేలీష్, పెరిక అంజి, కొండ మహేష్, నిఖిల్, అశోక్, రవి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లగూడెం గ్రామంలో పందుల నుంచి పంట పొలాలను రక్షించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం సెప్టెంబర్ 24.2026**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో పందులు రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయని ఈ విషయంపై త్వరగా
చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తో పాటు రైతులు గురువారం రోజున తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు...

అలాగే ఆలేరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ కు



ఫిర్యాదు చేశారు..

ఈ విషయంపై తాసిల్దార్, ఎస్సై స్పందిస్తూ రైతుల పంట పొలాలకు నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ



కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామ సర్పంచ్ ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వినాయకుడి శోభాయాత్ర

**యువతతో కలిసి సందడి చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**నల్లగొండ /దేవరకొండ, సెప్టెంబర్ 24 (మన ప్రజాశక్తి):**

మండలంలోని తాటికోల్ గ్రామం శివాజీ నగర్లో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, యువతతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తిభావంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, యువత ఉత్సవాల నిర్వహణలో



క్రమశిక్షణ పాటించాలని సూచించారు. శివాజీ నగర్ యువత ఉత్సాహంగా నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే పాల్గొనడంతో స్థానికులు, యువత ఆనందం వ్యక్తం చేశారు. డప్పు వాయిద్యాలు, భక్తుల నినాదాలతో శోభాయాత్ర సందడిగా సాగింది. అనంతరం గణనాథుడి నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువతకు అభినందనలు వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని బాలు నాయక్



సూచించారు. ఉత్సవాల నిర్వహణలో యువత చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహా, మారుపాకుల సురేష్ గౌడ్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, లోకాసాని శ్రీధర్ రెడ్డి, చల్లమల్ల విజయ్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, సురేష్, గౌని సత్యనారాయణ, జూలూరి రేణు గౌడ్, ఎరుకల లక్ష్మీనారాయణ, సామల రవి, జూలూరి గిరి, గడుసు మల్లేష్, ఎరుకల అశోక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, శివాజీ నగర్ యువత, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు

**నల్లగొండ/ దేవరకొండ, సెప్టెంబర్ 23 (మన ప్రజాశక్తి):**

దేవరకొండ మండలం కొండ బీమనపల్లిలో వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవోల పర్యవేక్షణలో నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. దేవరకొండ సబ్–కలెక్టర్ కరోలిన్ చింగ్థియాన్మావి, ఐఏఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ) ప్రేమ్ కరణ్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి



ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకున్న చర్యలను వారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాల్లో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని



సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



బోడుప్పల్ రాజీవ్ నగర్ కాలనీ ఫేస్ టు లో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
65, 501 లడ్డు దక్కించుకున్న ప్యారపు బిక్షపతి శారద,

# వైభవంగా శ్రీ గల్లి వినాయక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం





**మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సెప్టెంబర్ 24, మన ప్రజాశక్తి**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఫేస్ త్రీ కాలనీలో శ్రీ గల్లి వినాయక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా శ్రీ గల్లి వినాయక అసోసియేషన్ అధ్యక్షులు సానిక శశి మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాల నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నాము. శ్రీ వినాయకుడు ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. శ్రీ గల్లి వినాయక అసోసియేషన్ కుటుంబ సభ్యులతో అన్నదాన ప్రసాదం ఘనంగా నిర్వహించినాము. అన్నదాన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అని తెలిపినారు.

# ఖమ్మం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి..




**రైతులు, కూలీలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: వై. నరసింహులు.**

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై. నరసింహులు పిలుపునిచ్చారు. వెలుగోడు మండల కేంద్రంలోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో గురువారం జాతీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. ఖమ్మంలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలకు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేశంలో రైతులు, కూలీల సమస్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రభుత్వ విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.

రైతాంగం,వ్యవసాయ రంగం,అడవులు,ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన అంశాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుని దశలవారీగా పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టానికి బదులుగా ప్రతిపాదిస్తున్న వికసిత్ భారత్––జీ రామ్ జీ పథకం వల్ల రైతు కూలీలకు నష్టం కలిగే అవకాశాలపై కూడా మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు.

జాతీయ మహాసభలకు వేములపల్లి వెంకట్రామయ్య, ఆసీస్ మీట్టల్, జితేందర్ సింగ్, సుశాంత్ ధర్మల్ పాల్, కే. సెల్వరాజు, నిర్భయ్ సింగ్, శంభు ప్రసాద్, సబక్ దేవాజిత్, స్టాలిన్ బాబు తదితర జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు నరసింహులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కే. అనంతరావు, జిల్లా కోశాధికారి కే. లాలు నాయక్, వెలుగోడు మండల అధ్యక్షులు ఎన్. విజయ్, కార్యదర్శి వడ్ల హుస్సేన్ సాహెబ్, శివమ్మ, కళ్యాణి, లోకేశ్వరిబాయి, లక్ష్మీబాయి, నారాయణమ్మ, అత్తరున్నిసా, ఫకీర్ సాహెబ్, బి. పార్వతమ్మ, వెంకటేశ్వరి, హుస్సేన్ బీ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న మండ్లం రోడ్డు..




వరి నాట్లు వేసి సీపీఐ నిరసన.

**జూపాడుబంగ్లా (మన ప్రజాశక్తి):-**

మండ్లం గ్రామంలోని ప్రధాన రహదారి వర్షపు నీటితో చెరువును తలపిస్తుండటంతో సీపీఐ నాయకులు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్‌బాబు మాట్లాడుతూ.. నందికొట్కూరు--ఆత్మకూరు ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఐదేళ్లుగా సమస్య కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.తక్షణమే డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి రహదారిపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూపాడుబంగ్లాలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక..



**జూపాడుబంగ్లా (మన ప్రజాశక్తి):-**

"వన్ మంత్--ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నేడు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.
మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలిసి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. మండల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కలెక్టర్ కోరారు.

## అనుమతి లేని డీజే సౌండ్ సిస్టమ్ వ్యక్తి పై కేసు నమోదు

**మేడ్చల్ జిల్లా మేడిపల్లి సెప్టెంబర్ 24, మన ప్రజాశక్తి**




మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడటి కాలనీలో బుధవారం రోజున రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కమ్మన్ రోడ్డులో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే
అక్కడ ఉన్న వ్యక్తిని ఆపి,డీజే నిర్వహణకు సంబంధించిన అనుమతి గురించి విచారించారు.అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తున్న వ్యక్తిని ప్రవీణ్ కుమార్, తండ్రి పేరు: విశ్వనాథ్, వయస్సు(34) సంవత్సరాలుగా గుర్తించారు. సదరు వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించాడు.ఈ విషయమై మేడిపల్లి పోలీసులు కేసు ( క్రైమ్ నెంబర్). 1371/26 నమోదు చేసి, అనుమతి లేకుండా వినియోగిస్తున్న డీజే, యాంప్లిఫైయర్ పరికరాలు ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. జలంధర్ రెడ్డి, తెలిపినారు.

## 'తప్పుడు ప్రచారం చేశారు'.. హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్,సెప్టెంబర్24**

నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం హాజరయ్యారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్), అద్దంకి దయాకర్ పై పరువునష్టం దావా వేశారు. పరువునష్టం కేసు()లో తన వాంగ్మూలం హరీశ్ రావు ఇచ్చారు. అనంతరం కోర్టు దగ్గర నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. తను క్షుద్ర పూజలు చేశానని తప్పుడు ప్రచారం చేశారని పేర్కొంటూ పరువు నష్టం కేసు వేసినట్లు తెలిపారు. నగర పర్యటనలను అన్వేషించండిమహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్ పై అన్ని సాక్ష్యాలతో కేసు వేశానని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి దృష్టి పూర్తిగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, మూడేళ్లు గడిచినా ఈ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ ను నియమించలేదని ఆయన విమర్శించారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇస్తే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్టించుకోలేదని బీఆర్ఎస్ మాజీ మంత్రి ఆరోపించారు. దానం నాగేందర్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని, ఇప్పటికైనా పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనువిప్పు కావాలని, వారందరికీ దానం నాగేందర్ పరిస్థితే వస్తుందని ఆయన విరుచుకుపడ్డారు

# మిడుతూరులో పోషణ మాసోత్సవం..

### అంగన్వాడీల్లో పౌష్టికాహారంపై అవగాహన.

**మిడుతూరు (మన ప్రజాశక్తి):-**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎంపీడీవో దశరథ రామయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈఓ ఫైజున్నీసా బేగం, డాక్టర్ సాయి సుధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచి, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహారంలో వైవిధ్యత, 'కలర్‌ఫుల్ ప్లేట్' ప్రాధాన్యతను వివరించారు. బాల్య వివాహాల నివారణపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎంపీడీవో సూచించారు.గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార సేవలు సక్రమంగా అందించాలని ఎమ్మార్వో తెలిపారు.డాక్టర్ సాయి సుధ 1000 రోజుల సంరక్షణ,పౌష్టికాహారం,ఎ్రవీవీవ్ పథకంపై వివరించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహించనున్న అంగన్వాడీ ఉత్సవాలు, అంగన్వాడీ మేనేజ్‌మెంట్ కమిటీల బాధ్యతలపై సూపర్‌వైజర్ అవగాహన కల్పించారు.



# దీక్షారంబ్‌తో విద్యార్థులకు స్వాగతం..




### క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి: ప్రిన్సిపాల్ డా. నాగన్న.

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 'దీక్షారంబ్' పేరుతో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంను కళాశాల ప్రిన్సిపాల్ డి. నాగన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. నాగన్న మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ముఖ్యఅతిథి సీపీడీసీ సభ్యుడు హాజీ మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌కు వచ్చే నెలలో ఇన్వర్టర్ అందజేస్తామని ప్రకటించారు.నవనంది గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత శ్రీధర్ మాట్లాడుతూ..ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. శోభన్‌బాబు మాట్లాడుతూ.. మార్కులతో పాటు సమయపాలన, క్రమశిక్షణ,సంభాషణా నైపుణ్యం,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.
ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.అనూష కళాశాల సౌకర్యాలు,కోర్సులు, స్కిల్ కోర్సులు,ప్లేస్‌మెంట్ అవకాశాలను వివరించారు.అకాడమిక్ కోఆర్డినేటర్ డా. వింధ్యవాసినీదేవి డిగ్రీ విద్యను శ్రద్ధగా అభ్యసించి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాధిపతులు తమ సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

# ఆలేరులోని సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### దేవాలయ-- ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం సెప్టెంబర్ 24.2026**

యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్ తెలిపారు. గురువారం ఆలేరులోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన ట్రస్ట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా బొట్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని అక్టోబర్ 26వ తేదీ సోమవారం రోజున ఘనంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబా స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.



వార్షికోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ట్రస్ట్ సభ్యులు, భక్తులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
దేవాలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సాయిబాబా దేవాలయం అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



అనంతరం సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు.
ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు కామిటికారి అశోక్, ఎలగందుల శ్రీనివాస్, సముద్రాల సత్యం, సముద్రాల శ్రీనివాస్ (ఐడియా), పల్లా వెంకట్ రెడ్డి, సీతా నవీన్, పడగల రాజేశ్వర్, కందుల నర్సింగరావు, మొగుళ్ల రాజిరెడ్డి తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే ఏ.ఐ.కె.ఎం.ఎస్ జాతీయ 4 వ మహాసభలు చరిత్రను సృష్టించనున్నాయి

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం సెప్టెంబర్ 24.2026**




ఖమ్మం లో జరుగు అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్) జాతీయ 4 వ మహాసభ లు చరిత్రను సృష్టిస్తాయని ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్ అన్నారు. గురువారం నాడు టంగుటూరులో అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా అడివయ్య, సహదేవ్ మాట్లాడుతూ
నాడు కరోనా కష్టాల కల్లోల కాలం లో ప్రజలందరూ ఇండ్లల్లో లాక్ డౌన్ తో బయటికి వెళ్లకుండా బంధించబడిన సమయంలో మోడీ కేంద్ర గవర్నమెంట్ మూడు ప్రజా,రైతు వ్యతిరేక చట్టాలను తెస్తే దేశ రైతాంగం వీరోచితంగా పోరాడి త్రిప్పి కొట్టిందని,ఆ మహత్తర పోరాటంలో ఏ ఐ కె ఎం ఎస్ క్రియాశీలక పాత్రను పోషించిందని అలాంటి ఏ ఐ కె ఎం ఎస్ తన జాతీయ మహాసభలను ఖమ్మం లో జరుపుకోబోతుందని చెప్పారు.
ప్రస్తుతం మోడీ బీ జే పీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని స్వేచ్చా వాణిజ్య ఒప్పందం పేరుతో దేశ వ్యవసాయ ఉత్పత్తులను, ఆహార పదార్థాలు,ఇతర అనేక వస్తువులను కాదని,పూర్తిగా విదేశీ వస్తువులపై ఆధారపడే విధంగా,విదేశీ వస్తువులనే కొనే విధంగా నేడు మోడీ ప్రభుత్వం దుర్మార్గమైన ఒప్పందాలను తెస్తుందని, ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ఈ సమయంలో ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ 4 మహాసభలను జరుపుకుంటుందని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏ ఐ కె ఎం ఎస్ అఖిల భారత స్థాయిలో పెద్ద ఎత్తున పోరాడిందని ఈ నేపథ్యంలోనే జాతీయ మహాసభలు ఖమ్మం లో జరగడం ప్రత్యేకతను సంతరించుకుంటుందని,చెప్పుకోదగిన విషయం గా ఆకర్షణీయంగా నిలిచాయని అన్నారు.
రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, స్వేచ్చా వాణిజ్య ఒప్పందం పై చర్చలు,భవిష్యత్ కార్యాచరణను,ఐక్య రైతాంగ ఉద్యమాన్ని నిర్మిచే కర్తవ్యాన్ని రూపొందించుకుంటుందని ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు చిరబోయిన కొమురయ్య, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల సిద్దులు, ప్రజా సంఘాల నాయకులు మారుజోడు కుమార్, జాలపు బిక్షం రెడ్డి, ఇక్కిరి నరసింహులు, కూకట్ల బిక్షపతి,భూపెల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు..



**సెప్టెంబర్ 28న మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా.**

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

నందికొట్కూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం,అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఐ జిల్లా నాయకులు రఘురామూర్తి, శ్రీనివాసులు విమర్శించారు. పట్టణ ప్రజలకు కనీసం తాగునీరు అందించలేని పరిస్థితి నెలకొనడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ పటేల్ సెంటర్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. అలగనూరు రిజర్వాయర్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి పట్టణంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లుగా అలగనూరు కట్ట తెగిపోయి ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణం చుట్టూ అనేక జలాశయాలు ఉన్నప్పటికీ నందికొట్కూరు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందించాలని,50 ఏళ్లకే పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

మున్సిపాలిటీ ఏర్పడి 14 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ నూతన మున్సిపల్ భవనం నిర్మించకపోవడం పట్ల సీపీఐ నాయకులు ప్రశ్నించారు. పట్టణంలో అంబేద్కర్,వడ్డెర,వాల్మీకి కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. 28 ఏళ్లుగా గ్రంథాలయ స్థలం ఆక్రమణలో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.1,500, 50 ఏళ్లకే పింఛన్ వంటి హామీలను నెరవేర్చాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 28న మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు.

కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాముడు,రామకృష్ణ, సుబ్బారాయుడు,దానం, ప్రతాప్,శ్రీనివాసులు, మహమ్మద్ రఫీ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భువనగిరిలో సదస్సు , ఉచిత వైద్య శిబిరం

**మన ప్రజాశక్తి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి**

**సెప్టెంబర్ 24.2026**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోమియోపతి ఆసుపత్రిలో గురువారం రోజున “ఆయుష్” ఆధ్వర్యంలో 11 వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాస్త్రం అతి పురాతనమైన చికిత్సా విధానమని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా





అల్లోపతీ, హోమియోపతి మరియు ఆయుర్వేద వైద్య విధానంలో రోగులను పరీక్షించి చికిత్స చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆహార నియమాలు పాటించి , నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని ఆయన అన్నారు. ఆయుష్ జిల్లా ఇంఛార్జి డాక్టర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సు, వైద్య శిబిరంలో జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రధర్, జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దుర్గా ప్రకాష్, సామాజిక కార్యకర్తలు మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, హోమియోపతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సంధ్య, డాక్టర్ అరుణ, ఫార్మాసిస్టు మంజుల, ఆసుపత్రి సిబ్బంది బాల లక్ష్మి, సంధ్యారాణి, అజీమ్, రమేష్, పలువురు రోగులు పాల్గొన్నారు.

# మండపం వద్దే మట్టి గణనాథుని నిమజ్జనం..

**ఆదర్శంగా నిలిచిన వెంకటరమణ కాలనీ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట.. వినాయక ఉత్సవ నిర్వాహకులకు స్ఫూర్తిదాయకం**

**నల్లగొండ, సెప్టెంబర్ 24 (మన ప్రజాశక్తి):**

వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సాగర్ రోడ్డు 9వ డివిజన్ వెంకటరమణ కాలనీలో చేపట్టిన మట్టి వినాయకుడి నిమజ్జనం ఆదర్శంగా నిలిచింది. అయ్యప్ప ఆలయం సమీపంలోని కాలనీలో మణికంఠ యువజన సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న మట్టి వినాయక విగ్రహాన్ని బుధవారం రాత్రి మండపం వద్దే పాలు, నెయ్యి, కొబ్బరి నీళ్లు, నీటితో నిమజ్జనం చేశారు. సంప్రదాయానికి భంగం కలగకుండా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించిన ఈ కార్యక్రమం వినాయక





ఉత్సవాలు నిర్వహించే ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల నిమజ్జనం అనంతరం అవి సహజంగా కలిసిపోయే అవకాశం ఉండటంతోపాటు జలవనరుల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని కాలనీ వాసులు తెలిపారు. ప్రతి వినాయక మండపం నిర్వాహకులు మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇచ్చి, పర్యావరణహిత నిమజ్జన కార్యక్రమాలను ప్రోత్సహించాలని వారు కోరారు. భక్తి, సంప్రదాయంతోపాటు పర్యావరణ పరిరక్షణను మేళవించిన వెంకటరమణ కాలనీ కార్యక్రమం పట్టణంలో ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో మణికంఠ యువజన సంఘం కమిటీ సభ్యులు ఎన్. అశోక్, కె. లింగస్వామి, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. నగేష్, ఎ. వెంకన్న, ఎం. కృష్ణ, ఎన్. నాగార్జున, సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలోనే పోలీసు అధికారి మృతి..

**కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది:ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి**

**నల్లగొండ, సెప్టెంబర్ 24 ( మన ప్రజాశక్తి ):**

హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో ఉన్న కొత్తగూడెం టూటౌన్ ఎస్సై కె. వెంకన్న గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమన్నారు. వెంకన్న మృతి ఆయన కుటుంబానికే కాకుండా పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. బాధ్యతారహితంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిని గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



# భూ వ్యవహారాల్లో కీలక మలుపు




**హైదరాబాద్,సెప్టెంబర్24**

తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో వెలుగులోకి వచ్చిన భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలు జిల్లాల్లోని భూ వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ జీవో నంబర్ 134 జారీ చేసింది. ఈ కమిటీ చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘనలు జరిగాయా లేదా అనే అంశాలను పరిశీలించనుంది. కమిటీకి ఏ. శ్రీదేవసేన ఐఏఎస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు కన్వీనర్‌గా, జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయా కేసులకు సంబంధించిన జిల్లాల కలెక్టర్లు కూడా కమిటీలో భాగస్వాములు కానున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

**ఏ భూములపై విచారణ?**

జీవోలో పేర్కొన్న అంశాల ప్రకారం, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జి. జగదీశ్‌రెడ్డి తదితరులకు సంబంధించిన కొన్ని భూ వ్యవహారాలు కూడా విచారణ పరిధిలో ఉన్నాయి. ఎర్రవల్లి, మార్కుక్, సిరివెంకటాపూర్, జన్వాడ, రామంచ, రంగనాయకసాగర్ పరిసర ప్రాంతాల్లోని భూములకు సంబంధించిన అంశాలు పరిశీలనకు వచ్చినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.అలాగే అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు, ఇనాం భూములు, అటవీ భూములు, సీలింగ్ సర్‌ప్లస్ భూములు వంటి అంశాలపై కూడా కమిటీ దృష్టి పెట్టనుంది. భూసేకరణ, పునరావాసం–పునరావాస ప్యాకేజీలు, నీటి వనరులు, క్యాచ్‌మెంట్ ప్రాంతాలు, భూ రికార్డులు వంటి అంశాలు కూడా విచారణ పరిధిలో ఉన్నాయి.

**ధరణి వ్యవహారాలపైనా ఫోకస్**

కొన్ని భూ రికార్డులు, ధరణి మాడ్యూల్‌కు సంబంధించిన వ్యవహారాలపై కూడా విచారణ జరగనున్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. మల్లన్నసాగర్ భూసేకరణ, మిడ్ మానేర్ రిజర్వాయర్ పరిహారం, రాజన్న సిరిసిల్లలో ప్రభుత్వ–అసైన్డ్ భూముల కేటాయింపులు వంటి అంశాలు కూడా కమిటీ పరిశీలనలో ఉన్నాయి. విచారణలో అవసరమైన రికార్డులు, డాక్యుమెంట్లు, డేటా, సమాచారం, సిబ్బంది సహకారం వంటి వాటిని వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థలు, ఇతర అధికారుల నుంచి కోరే అధికారం కమిటీకి ప్రభుత్వం కల్పించింది. అవసరమైతే నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలు కూడా సమర్పించవచ్చు. కమిటీ విచారణ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఉల్లంఘనలు లేదా అక్రమాలు ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యతను నిర్ధారించి, తగిన చర్యలపై సిఫార్సులు చేయడం కమిటీ విధుల్లో భాగంగా ప్రభుత్వం పేర్కొంది. అయితే విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత వ్యక్తులు తప్పు చేసినట్లు నిర్ధారితంగా చెప్పలేం; ప్రస్తుతం ఇవన్నీ విచారణ పరిధిలోని అంశాలే.

# హైదరాబాద్ ఐకాన్‌కు ఏమైంది?



**హైదరాబాద్,సెప్టెంబర్24**

హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన చార్మినార్(వద్ద మరోసారి నిర్వహణ లోపాలు వెలుగుచూశాయి. చార్మినార్ మొదటి అంతస్తు నుంచి మరమ్మతులు జరుగుతున్న ప్రాంతానికి చెందిన అలంకార భాగాలు ఊడిపడి కిందకు పడిన ఘటన కలకలం రేపింది. రాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో అక్కడ పర్యాటకులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పగటి సమయంలో భారీగా సందర్శకులు ఉండే ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడంపై స్థానికులు, పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చార్మినార్ నిర్వహణ, పరిరక్షణ విషయంలో పురావస్తు శాఖ తగిన శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు మరోసారి వినిపిస్తున్నాయి. గతంలోనూ మక్కా మసీదు వైపు, అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వైపు చార్మినార్ నుంచి పెచ్చులు ఊడిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు మరోసారి నిర్మాణంలోని భాగాలు ఊడిపడటంతో చార్మినార్() భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా పర్యాటకులు సందర్శించే ఈ చారిత్రక కట్టడం విషయంలో నిర్వహణ మరింత పటిష్టంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు. పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చార్మినార్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసనకు అపోలోలో కొత్త బాధ్యతలు



**అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఉపాసన నియామకం**
**దేశవ్యాప్తంగా ఆసుపత్రుల విస్తరణ, అభివృద్ధి బాధ్యతలు స్వీకరణ**
**సుమారు రూ.8,600 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ప్రాజెక్టులకు నేతృత్వం**
**తాతయ్య ప్రతాప్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళతానని ఉపాసన వెల్లడి**
**కార్పొరేట్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్ 'యూఆర్‌లైఫ్' వ్యవస్థాపకురాలిగా కొనసాగింపు**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

ప్రముఖ హెల్త్‌కేర్ సంస్థ అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో కీలక నియామకం జరిగింది. అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్‌గా, మెగాస్టార్ చిరంజీవి కోడలిగా, నటుడు రామ్ చరణ్ అర్ధాంగిగా సుపరిచితురాలైన ఉపాసన కొణిదెల, తాజాగా అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా అపోలో గ్రూప్ చేపడుతున్న భారీ విస్తరణ కార్యక్రమాలకు ఆమె ఇకపై నాయకత్వం వహించనున్నారు.ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం సుమారు రూ.8,600 కోట్ల భారీ పెట్టుబడితో తమ నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలో ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా భారతదేశవ్యాప్తంగా కొత్త ఆసుపత్రుల నిర్మాణం, ప్రస్తుత ఆసుపత్రుల ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను ఉపాసన పర్యవేక్షిస్తారు. ముఖ్యంగా రోగులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా హాస్పిటల్ డిజైన్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. యాజమాన్యంతో, ప్రాజెక్ట్ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం ఆమె ప్రధాన బాధ్యతగా ఉంటుంది.ఈ నియామకంపై ఉపాసన స్పందిస్తూ.. తన తాతయ్య, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు. "ప్రపంచ స్థాయి వైద్యాన్ని భారతదేశంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నది ఆయన కల. మేము నిర్మించే ప్రతి ఆసుపత్రిలో, అభివృద్ధి చేసే ప్రతి సౌకర్యంలో ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చూడటమే నా బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. మంచి హాస్పిటల్ డిజైన్ అనేది రోగులకు సులువుగా దారి చూపడమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ, వైద్య బృందాలు సమర్థవంతంగా చికిత్స అందించడానికి వీలు కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా కొత్త బాధ్యతలు చేపట్టినా, ఉపాసన తన ఇతర కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తారు. డిజిటల్ వెల్‌నెస్, కార్పొరేట్ హెల్త్‌కేర్ వేదిక అయిన 'యూఆర్‌లైఫ్' (ఖ=ూఅటవ) వ్యవస్థాపకురాలిగా, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆమె వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో అపోలో గ్రూప్ సీఎస్ఆర్ కార్యకలాపాల్లో కూడా చురుగ్గా పాల్గొంటారు. ఆమె నియామకం అపోలో విస్తరణ ప్రణాళికలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# 'ఎన్నికలకు సిద్ధం అవుతా'.. సుప్రీం తీర్పుపై దానం నాగేందర్



**సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం**
**న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి**
**ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన**
**ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం**
**ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. "కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను" అని దానం నాగేందర్ పేర్కొన్నారు.ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

# హైదరాబాదులో ఘనంగా షర్మిల కుమార్తె నిశ్చితార్థం.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**షర్మిల ఇంట మొదలైన పెళ్లిసందడి**
**అంజలి వెడ్స్ రఘు**
**హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో నేడు నిశ్చితార్థం**
**సతీసమేతంగా హాజరైన రేవంత్ రెడ్డి**
**కాబోయే వధూవరులకు ఆశీస్సులు**



**హైదరాబాద్,సెప్టెంబర్24**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆమె కుమార్తె అంజలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థ వేడుక గురువారం హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆయన ఆశీర్వదించారు.ఈ నిశ్చితార్థ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు. నూతన జంటకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల మధ్య ఈ వేడుక వైభవంగా జరిగింది.కాగా, తన కుమార్తె వివాహానికి సంబంధించిన కీలక తేదీలను షర్మిల కొద్ది రోజుల క్రితమే స్వయంగా ప్రకటించారు. సెప్టెంబర్ 24న నిశ్చితార్థం, నవంబర్ 25న వివాహం, డిసెంబర్ 5న రిసెప్షన్ ఉంటుందని ఆమె ఎక్స్ వేదికగా వెల్లడించారు. వివాహ వేడుకకు సంబంధించిన మొదటి ఆహ్వాన పత్రికను ఇడుపులపాయలోని తన తండ్రి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఘాట్ వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ క్రమంలో, వివాహ ఆహ్వానం కోసం తన సోదరుడు వైఎస్ జగన్‌ను కలవడంపై వస్తున్న రాజకీయ ఊహాగానాలను షర్మిల ఖండించారు. తన కుమార్తె వివాహానికి అన్ని రాజకీయ పార్టీల అధినేతలను ఆహ్వానిస్తానని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణాలు చూడవద్దని ఆమె స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్.. తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్



**బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు**
**ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం**
**తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు**
**ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్**
**దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్ఠానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు.

**ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..**

మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్–చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ–హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.

# దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం.. ఫిరాయింపులపై నారాయణ విమర్శలు


**దానం వ్యవహారంలో సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ నారాయణ**
**ఫిరాయింపులపై అన్ని పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన**
**బీజేపీ, బీజేపీ సైతం ఫిరాయింపులను ప్రోత్సాహించాలని విమర్శలు**
**ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్యానికే నష్టమని వ్యాఖ్య**
**ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని సూచన**



**హైదరాబాద్,సెప్టెంబర్24**

దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై కీలక సందేశం ఇచ్చిందని సీపీఐ సీనియర్ నేత కె.నారాయణ అన్నారు. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టం చేసింది. 2023లో బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు పడింది. ఈ తీర్పును ఒక్క దానం నాగేందర్ వ్యవహారానికే పరిమితం చేయకూడదని నారాయణ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆత్మపరిశీలన జరగాలని సూచించారు. తీర్పు వెలువడిన వెంటనే బీజేపీ సంబరాలు చేసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో పార్టీ మార్పులను ప్రోత్సహించిన చరిత్ర బీజేపీకి కూడా ఉందని విమర్శించారు. ఇప్పుడు ఫిరాయింపులపై నీతులు చెప్పడం సరికాదని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేల చేరికలపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని నారాయణ పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు గతంలో చేసిన ఫిరాయింపులపై పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే తమ వైఖరిని సమీక్షించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల వల్ల చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దానం నాగేందర్ కేసులో వచ్చిన తీర్పు భవిష్యత్ ఫిరాయింపు కేసులకు మార్గదర్శకంగా నిలవాలని నారాయణ ఆకాంక్షించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు పడేలా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మార్పులు వస్తేనే పార్టీ మారే రాజకీయాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

# కోటీశ్వరులతో కిక్కిరిసిపోతున్న చంచల్‌గూడ జైలు!




**ఏసీబీకి చిక్కుతున్న వందల కోట్ల అవినీతి తిమింగలాలు**

**ఇటీవల నిమ్స్ అధికారి సహా పలువురు అరెస్ట్**

**లంచం, అక్రమాస్తుల కేసుల్లో పెరుగుతున్న అరెస్టులు**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు ఇప్పుడు 'కోటీశ్వరుల జైలు'గా మారిపోయింది. వందల కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడబెట్టి, అవినీతికి పాల్పడి ఏసీబీకి పట్టుబడుతున్న బడా అధికారులు ఇప్పుడు ఈ జైలుకే చేరుతున్నారు. దీంతో ఒకప్పుడు సాధారణ ఖైదీలతో ఉండే ఈ జైలు, ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తులున్న వారితో నిండిపోతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తాజాగా, నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ ఆదాయానికి మించి రూ.100 కోట్ల ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలుకు చేరారు. కొన్ని రోజుల క్రితమే డీఎస్పీ భీంరెడ్డి కూడా వంద కోట్లకు పైగా అక్రమాస్తుల కేసులో ఏసీబీకి చిక్కి ఇక్కడికే వచ్చారు. వీరే కాకుండా, ల్యాండ్ అండ్ సర్వే విభాగం డిప్యూటీ డైరెక్టర్ నరహరిరావు సైతం రూ.100 కోట్లకు పైగా ఆస్తుల కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. ఇలా పోలీసు, రెవెన్యూ, వైద్య, ఇంజనీరింగ్ వంటి పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఏసీబీ వలలో చిక్కి చంచల్‌గూడ జైలుకు చేరుతున్నారు. అవినీతి కేసుల్లో ప్రధానంగా రెండు రకాలుగా అధికారులు పట్టుబడుతున్నారు. ఒకటి, చేయాల్సిన పనికి నేరుగా లంచం డిమాండ్ చేయడం. రెండోది, ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టడం. ఈ రెండు కేసుల్లోనూ పక్కా ఆధారాలతో ఏసీబీ అధికారులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. కోర్టు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో, వారందరికీ చంచల్‌గూడ జైలు తాత్కాలిక నివాసంగా మారుతోంది. ఓ విచిత్రమైన ఘటనలో, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్-జైలులో డిప్యూటీ జైలర్‌గా పనిచేసిన దేవేందర్, ఓ ఖైదీ నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. గంటల వ్యవధిలోనే.. అధికారిగా పనిచేసిన అదే జైలులో ఆయన ఖైదీగా మారాల్సి వచ్చింది. ఒకప్పుడు అధికారం, విలాసవంతమైన జీవితం గడిపిన ఈ అధికారులు.. ఇప్పుడు జైలు గోడల మధ్య విచారణ ఖైదీలుగా కాలం గడుపుతున్నారు.

# నేడే ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జనం.. అమల్లోకి ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జనానికి శరవేగంగా ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ రోజు అర్థరాత్రి 12 గంటల అనంతరం.. చతుర్దశి రోజున వేద పండితులు కలశపూజ నిర్వహించనున్నారు.(శుక్రవారం) ఉదయం 5 గంటలకు స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం కానుంది. రేపటి నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఇప్పటికే స్వామి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. శోభాయాత్రకు అడ్డుగా ఉండే షెడ్లను తొలగిస్తున్నారు. ఈ మేరకు వెల్డింగ్ పనులు కొనసాగుతున్నాయి. బడా గణేశ్ శోభాయాత్ర కోసం టస్కర్ వాహనాన్ని ఉత్సవ సమితి సభ్యులు తీసుకువచ్చారు.

**బడా గణేశుని శోభాయాత్ర**

రేపు ఉదయం పూజ అనంతరం ఖైరతాబాద్ గణేశుని శోభాయాత్ర మొదలవుతుంది. ఉదయం 6 గంటలకు గణేశ్ మండపం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా.. లుంబినీ పార్క్ పక్కన ఉన్న ఎన్టీఆర్ మార్గ్ మీదుగా గణేశ్ విగ్రహాన్ని తరలిస్తారు. అనంతరం హుస్సేన్‌సాగర్‌లో స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నారు.కాగా.. మధ్యాహ్నం 12 గంటల్లోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. 69 అడుగుల ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం కోసం లాంగ్ బూమ్ మెకానికల్ క్రేన్‌ను ఏర్పాటు చేశారు.

**నిమజ్జనం వేళ ట్రాఫిక్ ఆంక్షలు..**

ఖైరతాబాద్ గణేశుని నిమజ్జన నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. ఈ మేరకు సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలవుతాయి. ఖైరతాబాద్ ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్/నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి. అయితే.. విగ్రహాలను తరలించే వాహనాలకు మాత్రమే ప్రధాన ఊరేగింపు మార్గంలో అనుమతి ఉంటుందని.. మిగతా వాహనదారులంతా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.కాగా.. నారాయణగూడ, ఆర్టీసీ ఎక్స్ రోడ్, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

# వరంగల్ విమానాశ్రయానికి 'రాణి రుద్రమ'..
# ఆదిలాబాద్‌కు 'కొమరం భీం' పేర్లు!



**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు ఖరారు**

**ప్రభుత్వ నిర్ణయానికి త్వరలో కేబినెట్ ఆమోదముద్ర**

**ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి**

**చరిత్ర ఉట్టిపడేలా కొత్త డిజైన్లు**

**రూపొందించాలని ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు ఖరారు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టుకు కాకతీయ రాణి రుద్రమదేవి పేరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు ఫైలును కేబినెట్ సమావేశం ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ పేర్లపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాలకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టిన తరహాలోనే, తెలంగాణ చారిత్రక వైభవాన్ని, వీరుల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే, ఈ పేర్లను ఖరారు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ పంపనున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అయితే, మామునూరు ఎయిర్‌పోర్టుకు సమ్మక్క-సారలమ్మ పేరు కూడా పరిశీలనలో ఉందని, దీనిపై త్వరలోనే స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**డిజైన్లపై సీఎం అసంతృప్తి**

ఇదే సమీక్షలో విమానాశ్రయాల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికారులు చూపిన డిజైన్లను చూసి "ఇవి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) డిజైన్లా? లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో చేసినవా?" అని ప్రశ్నించినట్లు తెలిసింది. విమానాశ్రయాల నిర్మాణం అద్భుతంగా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం సూచనల మేరకు అధికారులు ఇప్పుడు కొత్త డిజైన్లను సిద్ధం చేసే పనిలో పడ్డారు. త్వరలోనే తుది డిజైన్లను మళ్లీ సీఎంకు సమర్పించనున్నారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు. ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం..



**- కేరళ 'ఆర్యదాన్ ముహమ్మద్' అవార్డుతో సత్కారం**

**హైదరాబాద్,సెప్టెంబర్24**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది.'ఆర్యదాన్ ముహమ్మద్' నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేయనున్నారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేస్తారు. ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపు పొందారు.

# కాఫీ తాగితే శరీరంలో ఐరన్ లోపిస్తుందా?



ఉదయం లేవగానే ఓ కప్పు కాఫీ.. చాలామందికి ఇది రోజును మొదలుపెట్టే చిన్న అలవాటు. అయితే అదే కాఫీని అల్పాహారంతో పాటు తీసుకుంటే మాత్రం శరీరానికి అందాల్సిన ఐరన్ తగ్గే అవకాశం ఉందని ఆస్టర్ వైట్‌ఫీల్డ్ ఆసుపత్రిలో చీఫ్ డైటీషియన్ వీణా ఎన్‌డీటీవీతో తెలిపారు. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారం నుంచి ఐరన్ పొందేవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**ఐరన్ శోషణపై ప్రభావం**

కాఫీలో పాలీఫినాల్స్ ఉంటాయి. ముఖ్యంగా క్లోరోజెనిక్ యాసిడ్స్ వంటి సమ్మేళనాలు మొక్కల ఆహారంలో ఉండే నాన్–హీమ్ ఐరన్ శోషణను తగ్గించగలవు. దీంతో పప్పులు, బీన్స్, కూరగాయలు, నట్స్, ఐరన్ కలిపిన ఆహారం నుంచి శరీరానికి అందే ఐరన్ పరిమాణం తగ్గొచ్చు.

**భోజనం తర్వాత కాఫీతోనూ సమస్య**

ఐరన్ ఎక్కువగా ఉండే భోజనం తిన్న వెంటనే కాఫీ తాగినా ఈ ప్రభావం కనిపించొచ్చు. ఐరన్ సప్లిమెంట్లు తీసుకునేవారు కూడా కాఫీతో కలిపి మాత్రలు వేసుకోకపోవడం మంచిది. అయితే కాఫీ తాగిన ప్రతిసారీ ఐరన్ లోపం వస్తుందని భావించాల్సిన అవసరం లేదు.

**ఎవరు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి?**

ఇప్పటికే ఐరన్ లోపం ఉన్నవారు, ఐరన్ అవసరం ఎక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. ఆహారంలో ఎక్కువ భాగం మొక్కల ఆధారిత ఐరన్‌పై ఆధారపడేవారూ కాఫీ సమయాన్ని గమనించాలి.

**'విటమిన్-సి'తో మేలు**

ఐరన్ ఉన్న ఆహారంతో విటమిన్–సి తీసుకోవడం శోషణకు సహాయపడుతుంది. ఉసిరి, జామ, టమాటా, క్యాప్సికమ్, సిట్రస్ పండ్లను భోజనంలో చేర్చుకోవచ్చు. మరోవైపు టీ, కాఫీలోని కొన్ని సమ్మేళనాలు, కాల్షియం ఐరన్ శోషణకు అడ్డంకిగా మారొచ్చు.

**లోపం ఉంటే కారణం తెలుసుకోవాలి**

ఐరన్ లోపం లేదా రక్తహీనత నిర్ధారణ అయితే కాఫీ సమయం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. ఆహార లోపం, శరీరంలో ఐరన్ శోషణ తగ్గడం, రక్తస్రావం వంటి కారణాలను గుర్తించాలి. మహిళల్లో అధిక నెలసరి రక్తస్రావం కూడా కారణం కావచ్చు. అవసరమైతే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలి.

**కాఫీ మానేయాల్సిన పనిలేదు**

ఆరోగ్యంగా ఉన్నవారు కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. ఐరన్ సప్లిమెంట్‌తో కలిపి తాగకుండా ఉండటం, ఐరన్ అధికంగా ఉన్న భోజనం తర్వాత వెంటనే కాఫీ తీసుకోకుండా ఉండటం ఉపయోగకరం. ఐరన్ లోపం ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలి.

# వ్యాయామం చేయకుండానే చెమట పడుతోందా?

చెమట పట్టడం సహజమే. ఎండలో ఉన్నప్పుడు, వ్యాయామం చేసినప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు చెమట రావడం సాధారణం. కానీ ఎలాంటి కారణం లేకుండానే ఒక్కసారిగా విపరీతంగా చెమట పడితే మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఛాతీలో అసౌకర్యం, ఆయాసం, వికారం, తల తిరగడం లేదా అకస్మాత్తుగా నీరసం వంటి లక్షణాలు కూడా ఉంటే దాన్ని తేలిగ్గా తీసుకోకూడదు.

**గుండె సమస్యతో చెమట ఎందుకు పడుతుంది?**

గుండెపై తీవ్ర ఒత్తిడి పడినప్పుడు శరీరం అత్యవసర పరిస్థితిలో ఉన్నట్లు స్పందిస్తుంది. గుండెపోటు సమయంలో సింపథెటిక్ నాడీ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. దీంతో గుండె వేగం పెరగడం, రక్తపోటులో మార్పులు రావడం, చెమట గ్రంథులు ఎక్కువగా పనిచేయడం జరుగుతుంది. అప్పుడు ఒక్కసారిగా చల్లటి చెమటలు పట్టొచ్చు. చర్మం వేడిగా కాకుండా తడిగా, జిగటగా అనిపించొచ్చు. ఊరికే కూర్చున్నా ఈ పరిస్థితి రావచ్చు.

**ఇతర లక్షణాలు ఉంటే మరింత జాగ్రత్త**

చెమట ఒక్కటే వస్తే గుండె సమస్య అని చెప్పలేం. జ్వరం, ఆందోళన, రక్తంలో చక్కెర తగ్గడం, హార్మోన్ల మార్పులు, ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల కూడా చెమట పట్టొచ్చు. అయితే చెమటతో పాటు ఛాతీలో బిగుతు లేదా భారంగా అనిపించడం, చేయి, భుజం, వీపు, మెడ లేదా దవడ భాగంలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, తల తిరగడం, తీవ్రమైన నీరసం, గుండె వేగం మారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

**రోజువారీ పనుల్లోనూ చెమట ఎక్కువగా వస్తోందా?**

ఇంతకుముందు సులభంగా చేసిన పనికే ఇప్పుడు విపరీతంగా చెమట పడుతోందా? మెట్లు ఎక్కడం, నడవడం లేదా ఇంటి పనులు చేస్తున్నప్పుడు చెమటతో పాటు ఆయాసం, ఛాతీలో అసౌకర్యం వస్తోందా? అయితే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఉదాహరణకు గతంలో 30 నిమిషాలు సులభంగా నడిచిన వ్యక్తికి ఇప్పుడు 10 నిమిషాలకే చెమట, ఆయాసం, నీరసం వస్తే.. ఆ మార్పును గమనించాలి.

**రాత్రిపూట చెమట పడితే?**

రాత్రి చెమట పట్టడానికి చాలా కారణాలు ఉండొచ్చు. గది వేడిగా ఉండటం, ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల మార్పులు, కొన్ని మందులు ఇందుకు కారణం కావచ్చు. అయితే రాత్రిపూట చెమటతో పాటు ఛాతీలో అసౌకర్యం, ఆయాసం, గుండె దడ లేదా నిద్ర నుంచి నీరసంతో మేల్కొనే పరిస్థితి పదేపదే వస్తే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# టమాటాతో సాధ్యమేనంటున్న కొత్త పరిశోధన

**మధ్య వయస్కుల్లో మెదడు పనితీరుపై టమాటాల ప్రభావంపై అధ్యయనం**
**రోజూ టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెరుగైన ఏకాగ్రత, గ్రహణ శక్తి**
**జ్ఞాపకశక్తికి, మెదడు కణాల ఆరోగ్యానికి టమాటాలు మేలు చేసే అవకాశం**
**ఇది ప్రాథమిక అధ్యయనం మాత్రమేనని, మరిన్ని పరిశోధనలు అవసరమని వెల్లడి**



ఆహారంలో టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధ్య వయస్కులలో మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఒక చిన్న క్లినికల్ ట్రయల్‌లో తేలింది. ముఖ్యంగా ఏకాగ్రత, సమాచారాన్ని వేగంగా గ్రహించే సామర్థ్యం, జ్ఞాపకశక్తి వంటి అంశాలపై టమాటాలు సానుకూల ప్రభావం చూపినట్లు పరిశోధకులు గుర్తించారు.

**అధ్యయనం జరిగిందిలా..**

ఈ పరిశోధన కోసం 40 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసున్న 47 మంది ఆరోగ్యవంతులను ఎంపిక చేశారు. వీరికి 90 రోజుల పాటు వారి శరీర బరువుకు అనుగుణంగా గాఢత కలిగిన టమాటా పేస్ట్‌ను ఆహారంలో భాగంగా ఇచ్చారు. ఆ తర్వాత నెల రోజుల విరామం ఇచ్చి, మళ్లీ 90 రోజుల పాటు లైకోపీన్ చాలా తక్కువగా ఉండే ఆహారాన్ని అందించారు. ఈ అధ్యయనాన్ని 42 మంది విజయవంతంగా పూర్తి చేశారు. టమాటా పేస్ట్ తీసుకున్న కాలంలో వారిలో వచ్చిన మార్పులను పరిశీలించగా పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వారిలో అనవసర విషయాలను పక్కనపెట్టి, ముఖ్యమైన సమాచారంపై దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం (సెలెక్టివ్ అటెన్షన్) పెరిగింది. అలాగే, సమాచారాన్ని వేగంగా విశ్లేషించి, గ్రహించే వేగం కూడా మెరుగుపడింది. ముఖాలను, పేర్లను గుర్తుంచుకోవడం వంటి అనుబంధ జ్ఞాపకశక్తి (అసోసియేటివ్ మెమరీ)లో స్వల్ప వృద్ధి కనిపించింది.

**లైకోపీన్ పాత్ర కీలకం**

టమాటాలకు ఎర్రటి రంగును ఇచ్చే లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ మెదడు పనితీరు మెరుగుపడటానికి కారణంగా పరిశోధకులు భావిస్తున్నారు. ఈ లైకోపీన్ రక్త–మెదడు అవరోధాన్ని (ఎశ్రీశీీం–ఎతీఱఅఅ ఋతీతీఱవతీ) దాటి మెదడు కణాలకు చేరగలదు. అక్కడ ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గించడం ద్వారా మెదడు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంతేకాకుండా, టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెదడు కణాల ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి తోడ్పడే 'బ్రెయిన్–డిరైవ్డ్ న్యూరోట్రోఫిక్ ఫ్యాక్టర్' (దీణచీఖీ) అనే ప్రొటీన్ స్థాయిలలో స్వల్ప పెరుగుదలకు సంబంధించిన సంకేతాలు కనిపించాయని, అయితే దీనిపై స్పష్టమైన నిర్ధారణకు రాలేదని పరిశోధకులు తెలిపారు. వారి బ్రెయిన్ స్కాన్‌లను విశ్లేషించగా, మెదడులోని వివిధ ప్రాంతాల మధ్య సమాచార మార్పిడి విధానంలో మార్పులు జరిగినట్లు సూచనలు కనిపించాయి. అయితే, ఇది చాలా చిన్న స్థాయిలో జరిగిన అధ్యయనం మాత్రమేనని, దీని ఆధారంగా టమాటాలు జ్ఞాపకశక్తి క్షీణతను లేదా మతిమరుపును పూర్తిగా నివారిస్తాయని చెప్పలేమని పరిశోధకులు స్పష్టం చేశారు. ఈ ఫలితాలను నిర్ధారించుకోవడానికి మరింత ఎక్కువ మందిపై పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాల్సి ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# ఫుడ్ అలర్జీ: సాధారణ ఆహారమే కొందరికి ప్రమాదకరం.. ఎందుకని?



**ఆహారంలోని ప్రోటీన్లపై రోగనిరోధక వ్యవస్థ పొరపాటున దాడి చేయడమే ఫుడ్ అలర్జీ**
**వేరుశెనగ, పాలు, గుడ్లు, రొయ్యలు వంటివి ప్రధాన అలర్జీ కారకాలు**
**దద్దుర్లు, వాపు, వాంతులు, శ్వాస ఇబ్బందులు వంటివి సాధారణ లక్షణాలు**
**లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం**

మనం రోజూ తినే పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఎన్నో ఆహారాలు సంపూర్ణ పోషకాలను అందించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కానీ కొందరి విషయంలో మాత్రం అవే ప్రమాదకరంగా మారతాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్న తర్వాత కొందరిలో దద్దుర్లు, దురద, వాపు, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కనిపిస్తుంటాయి. దీనినే 'ఫుడ్ అలర్జీ' అంటారు. ఇది సాధారణ సమస్యగా అనిపించినా, కొన్నిసార్లు ప్రాణాపాయ స్థితికి దారితీయగలదు. అందుకే దీనిపై పూర్తి అవగాహన అవసరం.

**అసలు అలర్జీ ఎందుకు వస్తుంది?**

సాధారణంగా మన రోగనిరోధక వ్యవస్థ ) శరీరంలోకి ప్రవేశించే హానికర బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. అయితే, ఫుడ్ అలర్జీ ఉన్నవారిలో మాత్రం రోగనిరోధక వ్యవస్థ పొరపాటు చేస్తుంది. పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని ప్రోటీన్లను హానికరమైనవిగా గుర్తిస్తుంది. వాటిపై దాడి చేసేందుకు ఇమ్యునోగ్లోబ్యులిన్ జు (×స్త్రజు) అనే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీబాడీలు మాస్ట్ కణాలను ప్రేరేపించి హిస్టమిన్ వంటి రసాయనాలను విడుదల చేస్తాయి. ఈ హిస్టమిన్ వల్లే చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, శ్వాసనాళాలు సంకోచించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**సాధారణంగా అలర్జీ కలిగించే ఆహారాలు**

కొన్ని రకాల ఆహార పదార్థాలు ఫుడ్ అలర్జీలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

**వేరుశెనగలు, ఇతర గింజలు: వేరుశెనగ, జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌లలోని ప్రోటీన్లు తీవ్రమైన అలర్జీలకు కారణమవుతాయి. కొన్నిసార్లు ఇది 'అనాఫైలాక్సిస్' అనే ప్రాణాపాయ స్థితికి దారితీయవచ్చు.**

పాలు: ఆవు పాలలో ఉండే కేసిన్ (ఝుంవఱఅ), వే (ఔష్ట్రవం) ప్రోటీన్ల వల్ల పిల్లల్లో, పెద్దల్లో అలర్జీ రావచ్చు.
గుడ్లు: గుడ్డులోని ఓవల్బుమిన్ ) వంటి ప్రోటీన్లు అలర్జీని ప్రేరేపిస్తాయి.
చేపలు, రొయ్యలు (షెల్‌ఫిష్): వీటిలోని పార్వల్బుమిన్, ట్రోపోమైయోసిన్ వంటి ప్రోటీన్లు కొందరికి పడవు.
గోధుమలు: గోధుమ అలర్జీ అనేది గ్లూటెన్ పడకపోవడం లేదా సీలియాక్ వ్యాధికి భిన్నమైనది. ఇది గోధుమలోని కొన్ని ప్రత్యేక ప్రోటీన్ల వల్ల వస్తుంది.
సోయా, నువ్వులు: ఈ పదార్థాల్లోని ప్రోటీన్లు కూడా కొందరిలో దద్దుర్లు, వాపు, కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలకు కారణమవుతాయి.

**లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు**

ఫుడ్ అలర్జీ లక్షణాలు వ్యక్తిని బట్టి, తీసుకున్న ఆహారాన్ని బట్టి మారుతుంటాయి. తేలికపాటి దద్దుర్లు, దురద నుంచి పెదాలు, గొంతు వాచిపోయి శ్వాస అందకపోవడం వరకు తీవ్రత ఉంటుంది. లక్షణాలు కనిపించినప్పుడు సొంత వైద్యం చేసుకోవడం ప్రమాదకరం. వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు లేదా స్కిన్ టెస్టుల ద్వారా ఏ ఆహారం పడటం లేదో నిర్ధారించుకోవాలి. వైద్యుల సూచన మేరకు అలర్జీ కారక ఆహారాలకు దూరంగా ఉండటం, అవసరమైతే మందులు వాడటం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఆహారం విషయంలో అవగాహన, అప్రమత్తత చాలా అవసరం.

# థైరాయిడ్ ఉన్నవారు మఖానా తినొచ్చా?

ఆధునిక జీవనశైలిలో చాలామందిని వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఏవి తినాలి, ఏవి తినకూడదు అనే సందేహాలు తరచుగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో తేలికపాటి స్నాక్‌గా ప్రాచుర్యం పొందిన 'మఖానా' థైరాయిడ్ రోగులకు సురక్షితమేనా? అనే ప్రశ్నకు నిపుణులు సమాధానమిస్తున్నారు. మఖానా తినడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యంపై ఎటువంటి ప్రభావం ఉంటుందో వివరించారు.

**మఖానా ఎందుకు సురక్షితం?**

థైరాయిడ్ సమస్యలున్న వారికి మఖానా ఒక సురక్షితమైన, ఆరోగ్యకరమైన స్నాక్ అని తెలిపారు. దీనికి ప్రధాన కారణం మఖానాలో 'గాయిట్రోజెన్‌లు' లేకపోవడమే. సాధారణంగా క్యాబేజీ, క్యాలీఫ్లవర్, సోయా, కొన్ని రకాల మిల్లెట్ల వంటి వాటిలో ఈ గాయిట్రోజెన్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో అయోడిన్ వినియోగాన్ని అడ్డుకుని, థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తాయి. అయితే, యూరియేల్ ఫెరాక్స్ అనే మొక్క నుంచి లభించే మఖానాలో ఈ సమ్మేళనాలు ఉండవు. అందువల్ల హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం ఉన్నవారు ఎటువంటి ప్రత్యేక తయారీ లేకుండానే మఖానాను సురక్షితంగా తినవచ్చని స్పష్టం చేశారు.

**బరువు నియంత్రణ, పోషకాల లభ్యత**

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారిలో బరువు పెరగడం లేదా తగ్గడం ఒక సాధారణ లక్షణం. మఖానా బరువు నియంత్రణలో సమర్థంగా సహాయపడుతుంది. 30 గ్రాముల మఖానాలో దాదాపు 110 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో ఉండే అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు త్వరగా కడుపు నిండిన అనుభూతిని అందించి, అతిగా తినడాన్ని నియంత్రిస్తాయి. ఇంతేకాకుండా థైరాయిడ్ హార్మోన్ల సరైన పనితీరుకు అవసరమైన కీలక ఖనిజాలు మఖానాలో పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేసే ు4 హార్మోన్‌ను క్రియాశీల ు3 హార్మోన్‌గా మార్చడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మెగ్నీషియంతో పాటు కాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం వంటివి కూడా మఖానా ద్వారా శరీరానికి అందుతాయి. ఇందులో ఉండే కెంప్‌ఫెరాల్, క్లోరోజెనిక్ యాసిడ్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ పరిస్థితులతో ముడిపడి ఉండే ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

# 'సిగ్మా'లో అన్ని రకాల ఎమోషన్స్ చూపించే అవకాశం దొరికింది

ఫ్యామిలీతో కలిసి ప్రేక్షకులు ఎంచక్కా 'సిగ్మా' సినిమా చూడొచ్చు అని ఆ చిత్రం హీరోయిన్ ఫరియా అబ్దుల్లా వెల్లడించారు. సందీప్ కిషన్ కథానాయకుడిగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఫరియా అబ్దుల్లా పాత్రికేయులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ వివరాలేమిటో ఆమె మాటల్లో... "లైకా లాంటి పెద్ద ప్రొడ్యూసర్స్ బ్యానర్‌లో అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఇది మంచి యాక్షన్-అడ్వెంచర్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్. మంచి టెక్నీషియన్స్, నటీనటులు ఈ సినిమాకి పనిచేశారు. ఇందులో నా క్యారెక్టర్ రేడియో జాకీ. ఇందులో అన్ని రకాల ఎమోషన్స్ చూపించే అవకాశం నాకు దొరికింది. ఇక సందీప్ కిషన్ నాకు ఎప్పటినుంచో తెలుసు. మేమిద్దరం కలిసి ఒక సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాము. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది. ఇందులో మా క్యారెక్టర్స్ లో చాలా కొత్తదనంగా ఉంటాయి.డైరెక్టర్ జేసన్ జూమ్ కాల్‌లో కథ చెప్పారు. కథ మొత్తం విన్న తర్వాత ఆయన ఏజ్ ఎంత అని అడిగాను. 24 ఏళ్లు అని చెప్పారు. నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. తను విజయ్ అబ్బాయి. కాకపోతే అలాంటి ఫీలింగ్‌ను మనలో కలిగించరు.



## భారీగా తగ్గిన షారుక్ ఖాన్ సంపద



హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026 తాజా జాబితాలో బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ మరోసారి అత్యంత సంపన్న భారతీయ నటుడిగా నిలిచాడు. అతడి మొత్తం సంపద రూ.10,000 కోట్లుగా హురున్ వెల్లడించింది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, నైట్ రైడర్స్ స్పోర్ట్స్ సహా అతడి వ్యాపారాల విలువను ఇందులో పరిగణనలోకి తీసుకుంది.అయితే షారుక్ సంపద గత ఏడాదితో పోలిస్తే భారీగా తగ్గింది. 2025 హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో అతడి సంపద రూ.12,490 కోట్లుగా ఉంది. అంటే ఏడాదిలో రూ.2,490 కోట్ల మేర తగ్గినట్లు లెక్క. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్‌లో షారుక్ సంపద రూ.10,800 కోట్లుగా నమోదైంది.

## ఆ వీడియో లీక్‌తో 'చాలా భయపడ్డా'



బాలీవుడ్ నటి రాధికా ఆప్టే తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఓ చేదు( అనుభవాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. గతంలో తనకు సంబంధించిన ఓ ప్రైవేట్ వీడియో ఆన్‌లైన్‌లో లీక్ కావడం తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని వెల్లడించారు. ఆ వీడియో బయటకు వచ్చిన సమయంలో తన వ్యక్తిగత గోప్యత దెబ్బతిన్న భావన కలిగిందని రాధికా ఆప్టే చెప్పినట్లు పలు మీడియా కథనాలు( పేర్కొన్నాయి. ముఖ్యంగా తన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆ వీడియోను చూసే పరిస్థితి రావడం తనకు మరింత అసౌకర్యంగా అనిపించిందని ఆమె గతంలో వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత కంటెంట్ వేగంగా వ్యాపించే పరిస్థితుల్లో సెలబ్రిటీల ప్రైవసీపై తరచూ చర్చ జరుగుతోంది. రాధికా ఆప్టే ఎదుర్కొన్న ఘటన కూడా ఇదే అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది.

## కార్తి కొత్త సినిమా.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



ఈ సినిమా కథ, పాత్రలకు సంబంధించిన పూర్తి వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. అయితే దర్శకుడు మోహన్ రాజా తాజాగా ఇచ్చిన వివరాల ప్రకారం.. తన గత చిత్రాలు 'తని ఒరువన్', 'ఎమ్. కుమరన్ సన్ ఆఫ్ మహాలక్ష్మి'లోని కొన్ని అంశాల కలయికగా ఈ మూవీ ఉండనుంది. అంటే యాక్షన్, ఇన్వెస్టిగేషన్ అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యం ఉండే అవకాశముంది.కార్తి గతంలో పలు కమర్షియల్, ఫ్యామిలీ, యాక్షన్ కథల్లో నటించి మెప్పించాడు. మరోవైపు మోహన్ రాజా తన సినిమాల్లో ఎమోషన్‌కు కమర్షియల్ అంశాలను జోడించే శైలికి గుర్తింపు పొందాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక బృందం, టైటిల్ వంటి వివరాలను మేకర్స్ వెల్లడించాల్సి ఉంది. షూటింగ్‌ను 2026 డిసెంబర్ లేదా 2027 జనవరిలో ప్రారంభించే అవకాశం ఉందని మోహన్ రాజా తెలిపారు.

## దసరాకు సందడి చేయబోతున్న 'నాన్న కుట్టి'



కంటెంట్ బేస్డ్ చిత్రాల్ని చేస్తూ విజయ్ ఆంటోని తనకంటూ ఓ మంచి బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు. ఆయన ఇప్పుడు 'నాన్న కుట్టి' అంటూ ఆడియెన్స్ ముందుకు రానున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా దీనిని మలిచారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మించారు. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 16న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లను గమనిస్తే.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌ని ప్రధానంగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది. ఇంకా ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు తారాగణం. రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా పనిచేశారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహించారు.

## 'ది ప్యారడైజ్' - మూవీ రివ్యూ!

నాని అంటే తెరపై పద్ధతి గల కుర్రాడు .. మన పక్కింటి కుర్రాడు .. మనందరికీ పరిచయం ఉన్న కుర్రాడు అనే అందరూ చెప్పుకుంటారు. అలా అందరూ 'మన' అనుకున్న కారణంగానే, ఫ్యామిలీస్ తో కలిసి నాని సినిమాలకి వెళుతూ ఉంటారు. నాని కథల పట్ల .. ఆయన ఎంచుకునే పాత్రల పాటల ఆడియన్స్ కి ఉన్న నమ్మకం అలాంటిది మరి. అలాంటి నాని ఈ సారి కాస్త డిఫరెంట్ గా ప్రేక్షకుల ముందుకు వెళ్లాలనే ఆలోచనతో చేసిన సినిమానే 'ది ప్యారడైజ్'. గతంలో 'దసరా' సినిమాతో తనకి హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో కలిసి ఆయన చేసిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. హైదరాబాద్ జిల్లా పరిధిలోని 'ప్యారడైజ్' ప్రాంతంలో, సంచారీ జాతికి చెందిన ప్రజలు నివసిస్తూ ఉంటారు. దాదాపు ఐదువేలమంది జనాభా కలిగిన ఈ జాతి ప్రజలు, ఎలాంటి గుర్తింపు లేకుండా బ్రతుకుతుంటారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తమకి రాకపోవడం పట్ల తీవ్రమైన అసంతృప్తికి లోనవుతారు. షికంజా మాలిక్ (మోహన్ బాబు) నిరంకుశ పాలనలో బానిసల మాదిరిగా బ్రతకలేక నానా కష్టాలు పడుతుంటారు. సంచారీ తెగ నుంచి తమకి గుర్తింపు కావాలని తొలిసారి గళం విప్పిన



'సమ్మక్క' (సోనాలీ కులకర్ణి) కొడుకే 'జడల్' (నాని). కొన్ని కారణాల వలన 'జడల్'కి తల్లి పట్ల కోపం .. అసహ్యం కలుగుతాయి. ఆ సమయంలో షికంజా మాలిక్ తన చేతిపై వేయించిన పచ్చ బొట్టు, తల్లి పట్ల ద్వేషాన్ని మరిచిపోనీయకుండా చేస్తుంది. 14 ఏళ్లపాటు జైలు శిక్షను అనుభవించిన అతను, జైలు నుంచి విడుదలవుతాడు. షికంజా మాలిక్ అంతు చూడాలనే ఉద్దేశంతో 'ప్యారడైజ్'లో అడుగుపెడతాడు. అప్పటికి షికంజా మాలిక్ కొడుకు 'విక్రమ్ మాలిక్' (రాఘవ్ జుయల్), రాజకీయాలలోకి రావడానికి ట్రై చేస్తుంటాడు. కౄరత్వంలో అతను తండ్రిని మించిన తనయుడిని జడల్ తెలుసుకుంటాడు. 'ప్యారడైజ్'లో అడుగుపెట్టిన 'జడల్' తల్లికి దూరంగా ఉంటూనే, తన జాతి కోసం పోరాడటానికి సిద్ధమవుతాడు. అందుకోసం ముందుగా విక్రమ్ మాలిక్ ను రాజకీయాలలోకి రాకుండా చేయాలని భావిస్తాడు. 'జడల్'కి తన తల్లిపై కోపం ఎందుకు? షికంజా మాలిక్ ను అంతం చేయాలనే అతని కోరిక నెరవేరుతుందా? సవారీ జాతి గుర్తింపు కోసం అతను చేసే ప్రయత్నం ఫలిస్తుందా? సినిమాలలో అవకాశాలు సంపాదించుకోలేక మద్రాస్ నుంచి తిరిగొచ్చిన సుబ్బలక్ష్మి ( కయాదు లోహర్), 'జడల్'కి ఎలా దగ్గరవుతుంది? అనేది కథ.